క్లుప్తంగా

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలుగు నూతన సంవత్సరాది(ఉగాది) శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఉగాది అంటే ఆరు రుచుల సమ్మేళనం అని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. పాడి పంటలు బాగా పండి ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ములుగు మండల ప్రజాప్రతినిధులు



ములుగు(గజ్వేల్): ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డితో పాటు వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డిలు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను కలిశారు. మండలంలోని బహిలంపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో ఆలయాలు, శ్మశానవాటిక నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్‌ను కోరారు. అనంతరం వారు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు.


పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలి

చేర్యాల(సిద్దిపేట): ఇంటి పన్ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న చేపడుతున్న పట్టణ బంద్‌కు పట్టణ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో పట్టణ బంద్ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ, అఖిల పక్షం నాయకులు మల్లారెడ్డి, ఆగంరెడ్డి, శ్రీనివాస్, అశోక్, బీరయ్య, నర్సింగరావు, నారాయణరెడ్డి, లింగం, సత్యనారాయణ, నర్సింహ్మారెడ్డి, భూమయ్య, నాగరాజు, అరుణ్‌కుమార్, రాజిరెడ్డి, సిద్ధులు, ఖాజా, మల్లేశం, శ్రీనివాస్, సుదర్శన్, దుర్గయ్య, నారాయణ, రాజు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

మిరుదొడ్డి(దుబ్బాక): తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ లభించిందని ఎంపీపీ సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. మండల పరిధిలోని ధర్మారం నుంచి మిరుదొడ్డి వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం వారు పరిశీలించారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి హరీశ్‌రావుకు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం మిరుదొడ్డిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, హాస్టల్ మధ్యలో ఉన్న కాల్వపై హైలెవల్ వంతెన నిర్మిస్తే విద్యార్థులకు దూరాభారం తగ్గుతుందని అందుకు ప్రతిపాదనలు చేయాలని పీఆర్ఏఈ శ్రీనివాస్‌రెడ్డికి వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లింగం, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల విలీనంపై హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

హుస్నాబాద్: అక్కన్నపేట మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలను హుస్నాబాద్ మండలంలో ప్రభుత్వం విలీనం చేస్తూ జీవో విడుదల చేయడంపై ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వివిధ గ్రామాల ప్రజలు హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ ఎంపీటీసీ పెండెల అయిలయ్య, బోయిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు బొమ్మగాని రాజేశం, ఇటిక్యాల కవిత, మానస, రజిత, సునీత, సంపత్, మల్లేష్, నిర్మల, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

'అక్కన్నపేట మండలంపై కుట్ర'

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంగా అవతరించినప్పటి నుంచి నేటి వరకు మండల అభివృద్ధిపై కుట్ర నడుస్తుందని అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరు ఎల్లయ్య ఆరోపించారు. ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి దూర ప్రయాణం లేని గ్రామాలను సైతం హుస్నాబాద్‌లో విలీనం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మండల ప్రజాప్రతినిధుల చేతగానీ తనానికి విలీనం అనేది నిదర్శనమన్నారు. సొంత భవనాలు నిర్మించాలని కొన్నిరోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. త్వరలో అమరణ నిరాహార దీక్ష కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు.

పోయొస్తాం.. పోచమ్మతల్లి

- ముగిసిన కొండపోచమ్మ ఉత్సవాలు
- చివరివారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- పోతరాజుల నృత్యాలు, శివసత్తులతో సందడిగా ఆలయ పరిసరాలు



నెత్తిన బోనంతో వస్తున్న మహిళ



ఆలయం ఎదుట భక్తుల సందడి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మూడునెలల కొండపోచమ్మ ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. సంక్రాంతి నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర ప్రతీ వారం సోమ, మంగళవారాల్లో కొనసాగింది. తొమ్మిది వారాల పాటు భక్తులు వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవారికి ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు కొండపోచమ్మ చెంతకు చేరుకోవడం ఆనవాయితీ. ప్రతీ ఆదివారం మల్లన్న చెంతకు చేరుకున్న భక్తులు సోమ, మంగళవారాల్లో కొండపోచమ్మను దర్శించుకున్నారు. చివరివారం సోమవారం తెల్లవారుజామున మల్లన్న వద్ద అగ్ని గుండాలు చూసి భక్తులు సోమవారం సాయంత్రం, మంగళవారాల్లో కొండపోచమ్మకు చేరుకొని బోనాలు చేసి అమ్మవారికి నేవైద్యం సమర్పించారు. మంగళవారం చివరివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శివసత్తుల శిగాలతో, పోతరాజుల నృత్యాలతో ఆలయం మార్మోగింది. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవారిని దర్శించుకున్న భక్తులు సాయంత్రం తిరిగివెళ్లారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడునెలల అమ్మవారి ఉత్సవాలు మంగళవారంతో ముగిసినట్లు తెలిపారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'

మర్కూక్(గజ్వేల్): అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. మంగళవారం మర్కూక్‌లో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్, నాయకులు ఆజయ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహేశ్, సుధాకర్‌రెడ్డి, రాజు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే దిక్సూచిగా మారిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచాపూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు వెంకటేశం, అల్లీపూర్ సొసైటీ చైర్మన్ సదానందంగౌడ్, సర్పంచ్ గాజుల బాబు, ఎంపీటీసీ జమునఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.



మర్కూక్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని నాగారంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ లకావత్ మానస, జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): మండలంలోని కొక్కొండ గ్రామంలో సర్పంచ్ బంగ్ల గణేష్‌తో కలసి ములుగు ఎంపీపీ లావణ్య మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డుసభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): క్రీడల్లో గెలుపోటములు సహజమని రైతుబంధు మండల బాధ్యులు సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవక్కపల్లెలో జిల్లాస్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విజేతలైన బెజ్జంకి నవయువ యూత్, దేవక్కపల్లె క్రికెట్ జట్లకు నగదు పారితోషకంతో పాటు ట్రోఫీలను అందజేశారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

చిన్నకోడూరు మండల సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ సూచించారు. మంగళవారం చిన్నకోడూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మాణిక్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరి భాగస్వామ్యం కావాలన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకురావాలన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మెరుగైన పాలన అందించేందుకు ఎంతగానో కృషి చేస్తోందన్నారు. పల్లెల రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. పలు సమస్యలను సర్పంచ్‌లు సభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొండం వనిత, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, రైతుబంధు జిల్లా సభ్యులు వెంకటేశం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మల్లేశం, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

దుబ్బాక: పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని సర్పంచ్‌లు కేత కనకరాజు, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు, లింగారాజు పల్లి, కోనాయి పల్లి, గాజులపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చిరుధాన్యాల వంటకాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, యశోద, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

సిద్దిపేటరూరల్: మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ కానుకగా వడ్డీలేని రుణం డబ్బులను మహిళా సంఘాల ఖాతాల్లో జమచేసినందుకు గాను మంగళవారం మండల ఐకేపీ కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీదేవి చందర్‌రావు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, డీఆర్డీఓ గోపాల్‌రావు, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం రుతుప్రేమపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ యాదయ్య, ఏపీఎం విజయనిర్మల, సీబీఏ ఆడిటర్ వేణు, సీసీలు, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సిద్దిపేటలో ప్రజల భాగస్వామ్యం అవసరం

సిద్దిపేటకమాన్: స్వచ్ఛ సిద్దిపేటలో ప్రజల భాగస్వామ్యం మరింత అవసరమని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, డాక్టర్ శాంతితో కలిసి పట్టణంలోని 34, 35వ వార్డుల్లో పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు సహకారంతో స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుకున్నామన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లోని ప్రజలు కచ్చితంగా చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసి చెత్త బండికి మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరుబయట చెత్తవేసే వారికి జరిమానాలు విధిస్తామన్నారు. వార్డుల్లో చెత్త బండి ఉదయాన్నే వస్తుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో మురుగు ప్రవహించే నాలాలను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుడాల సంధ్యశ్రీకాంత్, భూంపల్లి శ్రీలతశ్రీహరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



34వ వార్డులో నాలాను పరిశీలిస్తున్న రాజనర్సు

సంక్షిప్త వార్తలు

◆ **నష్ట పరిహారం అందించాలి**

జగదేవ్‌పూర్(గజ్వేల్): అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని టీపీసీసీ డెలికేట్ సభ్యుడు జశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **తొలి విజయం మహాడ్ చెరువు ఉదంతం**

హుస్నాబాద్: అంబేడ్కర్ హక్కుల పోరాటం తొలి విజయం మహాడ్ చెరువు ఉదంతమని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ కేడం లింగమూర్తి అన్నారు. హక్కుల పోరాటానికి విజయం సాధించి నేటికీ 96 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కో–కన్వీనర్ వెన్న రాజు, నాయకులు కిష్టస్వామి, బిక్యా నాయక్, హరిబాబు, సంపత్, శంకర్ పాల్గొన్నారు.

◆ **రేపు దుకాణాలకు వేలం పాట**

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసే విక్రయ దుకాణాలకు గురువారం బెజ్జంకి గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాటను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు సకాలంలో హాజరై దరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

◆ **24న కలెక్టరేట్ ఎదుట ధర్నా**

సిద్దిపేటఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

◆ **23న గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానం**

దుబ్బాకరూరల్: జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన గ్రామ పంచాయతీలకు ఈ నెల 23న అవార్డులను అందజేస్తామని ఎంపీడీఓ భాస్కరశర్మ మంగళవారం తెలిపారు. దుబ్బాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

◆ **న్యాయవాదుల దీక్షకు సంఘీభావం**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుకు న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలోని కోర్టు ప్రాంగణం సమీపంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా వారికి కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు గజ్వేల్ బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

◆ **నియామకం**

సిద్దిపేటజోన్: అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడిగా పయ్యావుల ఎల్లం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అయిలయ్య, మధు, ప్రచార కార్యదర్శిగా దుబ్బరాజం, ప్రధాన కార్యదర్శిగా ఉమేశ్, సహాయ కార్యదర్శులుగా యాదయ్య, కృష్ణ, కోశాధికారిగా ఎల్లంతో పాటు కార్యవర్గ సభ్యులుగా మధుపతి, రామచంద్రం, హరికృష్ణ, తిరుపతి, రామచంద్రం ఎన్నికయ్యారు.

◆ **రైతుబీమా చెక్కు అందజేత**

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో ఇటీవల మృతి చెందిన రైతు కాపరబోయిన రాజేశం కుటుంబానికి మంజూరైన రైతుబీమా రూ.5లక్షల మంజూరు పత్రాన్ని మంగళవారం కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

◆ **మనోచేతనలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం**

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని మనోచేతన స్వచ్ఛంద సంస్థ ఆవరణలో మంగళవారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎక్సైజ్ ఎస్ఐలు పరకాల సురేశ్, తామిశెట్టి వినోద్‌కుమార్‌లు దివ్యాంగులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు కాశెట్టి రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **'రుతుప్రేమ'పై అవగాహన కల్పించాలి**

నంగునూరు(సిద్దిపేట): రుతుప్రేమపై మహిళలు, బాలికలకు అవగాహన కల్పించాలని డాక్టర్ శాంతి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. గట్లమల్యాలలో మంగళవారం రుతుప్రేమపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ.. రుతుప్రేమపై అనుమానాలు, అపోహలను తొలగిపోయేలా చూడాల్సిన బాధ్యత డ్వాక్రా గ్రూపు మహిళలపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ ఏపీఎం ఆంజనేయులు, సీసీలు, గ్రామైఖ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



అక్కన్నపేటలో కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి



అల్లీపూర్‌లో కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లీపూర్ కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు న్యూట్రీషన్ కిట్, రాగి లడ్డూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దీంతో విద్యార్థులకు మేధాశక్తి, ఆలోచన శక్తి, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందన్నారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమన్ని ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులు ప్రతి రోజు వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు సుజాత, ఫార్మసిస్టు రాజమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రతి విద్యార్థి విద్యతో పాటు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. మిరుదొడ్డి కేజీబీవీలో ఆయుష్ ఆధ్వర్యంలో సాంప్రదాయ వైద్య విధానాలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు న్యూట్రిషన్ హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ జోగు ప్రభుదాస్, ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎస్.ఉమాదేవి, విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత, ఆయుర్వేదిక్ ఫార్మాసిస్టు రమేశ్, నరేశ్, కుమార్, రంజిత్, స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినిలు చేసిన యోగా, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కేజీబీవీలో మంగళవారం వైద్యాధికారి సుజాత పదో తరగతి విద్యార్థులకు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 34మంది బాలికలకు ఆయూష్ కిట్స్ అందజేశామని, దీంతో విద్యార్థులకు ఆలోచన శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా రాగి లడ్డు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌హెచ్‌ఓ సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'జనచైతన్య యాత్ర' విజయవంతం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సిద్దిపేటఅర్బన్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాత్రలో ప్రజాస్వామ్య వాదులు, లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మతోన్మాదం, కార్పొరేట్ విధానానికి వ్యతిరేకంగా ఐక్యంగా నినాదించాలన్నారు. ఈ నెల 26న జనచైతన్య యాత్ర సిద్దిపేటకు చేరుకుంటుందని, 27న బహిరంగ సభ ఉంటుందని, ఆ రోజు బైక్ ర్యాలీతో సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, ఆర్ఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మన్నె కుమార్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరశురాం, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నవీన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భాస్కర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది సంబురాలు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాల ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది సంబురాలు మంగళవారం నిర్వహించారు. తెలుగు సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే పండగ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని సర్ సీవీరామన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు షడ్రుచుల ఉగాది పచ్చడి, భక్షాలు తయారు చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులే పంచాంగం చదివి వినిపించారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని చందాపూర్ పాఠశాలలో ఉగాది పండగ విశిష్టత, పచ్చడి చేసే విధానంపై విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం సిద్దేశ్వర్ వివరించారు. అలాగే బాల కవుల సమ్మేళనంతో పాటు కథలు, కవితా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సుగుణ సాహితీ సంస్థ వారు విద్యార్థులను సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాంపురం ప్రాథమిక పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ భిక్షపతి ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు నిర్వహించారు.



హుస్నాబాద్: వేడుకల్లో విద్యార్థులు

కష్టం తీరింది.. కల నెరవేరింది




గౌరవెల్లి గ్రామ వ్యూ

- హుస్నాబాద్‌లో నాలుగు రెవెన్యూ గ్రామాల విలీనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అక్కన్నపేట(హుస్నాబాద్): దశాబ్దాల పోరాటానికి తెరపడింది. అక్కన్నపేట మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలు గౌరవెల్లి, రేగొండ, జనగామ, కేశవాపూర్‌లను హుస్నాబాద్‌లో విలీనం చేస్తూ ప్రభుత్వం సోమవారం ప్రాథమిక గెజిట్‌ను విడుదల చేసింది. అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో చెప్పాలంటూ పేర్కొంది. ఆ గ్రామాలు హుస్నాబాద్‌లో విలీనం కానున్న నేపథ్యంలో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రేగొండ, గోవర్థనగిరి, మల్‌చెర్వుతండా, బొడిగెపల్లి, గౌరవెల్లి, గుడాటిపల్లి, జనగామ, గుబ్బడి, కేశవాపూర్, మంచినీళ్లబండ గ్రామాలు హుస్నాబాద్‌లో విలీనం కానున్నాయి. అక్కన్నపేట మండలం ఏర్పాటు నుంచి ఈ రెవెన్యూ గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలని ప్రతిపాదన ఉంది. ఎమ్మెల్యే సతీశ్ కుమార్ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, 10గ్రామాల విలీనానికి కృషి చేశారు. దీంతో గోవర్థనగిరి, రేగొండ, మల్‌చెర్వుతండా, కేశవాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మండల కేంద్రంగా ప్రకటించాలి



గౌరవెల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి. మండల ఏర్పాటుకు కావాల్సిన అర్హతలు, జనాభా, సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

– గొల్లపెల్లి వీరాచారి, బీజేపీ మండల అధ్యక్షుడు

సంతోషంగా ఉంది



చాలా రోజులుగా మా గ్రామాన్ని హుస్నాబాద్‌లో కలపాలని కోరుతున్నాం. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. విలీనం చేయడంపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– పీచర సునీత, సర్పంచ్, గోవర్థనగిరి

క్లుప్తంగా

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలుగు నూతన సంవత్సరాది(ఉగాది) శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలిగించాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉగాది అంటే ఆరు రుచుల సమ్మేళనం అని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. పాడి పంటలు బాగా పండి ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ములుగు మండల ప్రజాప్రతినిధులు



ములుగు(గజ్వేల్): ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డితో పాటు వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డిలు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను కలిశారు. మండలంలోని బహిలంపూర్ ఆర్‌అండ్ఆర్ కాలనీలో ఆలయాలు, శ్మశానవాటిక నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్‌ను కోరారు. అనంతరం వారు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు.

పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలి

చేర్యాల(సిద్దిపేట): ఇంటి పన్ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న చేపడుతున్న పట్టణ బంద్‌కు పట్టణ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో పట్టణ బంద్ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ, అఖిల పక్షం నాయకులు మల్లారెడ్డి, ఆగంరెడ్డి, శ్రీనివాస్, అశోక్, బీరయ్య, నర్సింగరావు, నారాయణరెడ్డి, లింగం, సత్యనారాయణ, నర్సింహ్మారెడ్డి, భూమయ్య, నాగరాజు, అరుణ్‌కుమార్, రాజిరెడ్డి, సిద్దులు, ఖాజా, మల్లేశం, శ్రీనివాస్, సుదర్శన్, దుర్గయ్య, నారాయణ, రాజు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

మిరుదొడ్డి(దుబ్బాక): తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ లభించిందని ఎంపీపీ సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. మండల పరిధిలోని ధర్మారం నుంచి మిరుదొడ్డి వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం వారు పరిశీలించారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి హరీశ్‌రావుకు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం మిరుదొడ్డిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, హాస్టల్ మధ్యలో ఉన్న కాల్వపై హైలెవల్ వంతెన నిర్మిస్తే విద్యార్థులకు దూరాభారం తగ్గుతుందని అందుకు ప్రతిపాదనలు చేయాలని పీఆర్ఏఈ శ్రీనివాస్‌రెడ్డికి వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లింగం, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల విలీనంపై హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

హుస్నాబాద్: అక్కన్నపేట మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలను హుస్నాబాద్ మండలంలో ప్రభుత్వం విలీనం చేస్తూ జీవో విడుదల చేయడంపై ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వివిధ గ్రామాల ప్రజలు హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ ఎంపీటీసీ పెండెల అయిలయ్య, బోయిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు బొమ్మగాని రాజేశం, ఇటిక్యాల కవిత, మానస, రజిత, సునీత, సంపత్, మల్లేష్, నిర్మల, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

'అక్కన్నపేట మండలంపై కుట్ర'

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంగా అవతరించినప్పటి నుంచి నేటి వరకు మండల అభివృద్ధిపై కుట్ర నడుస్తుందని అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరు ఎల్లయ్య ఆరోపించారు. ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి దూర ప్రయాణం లేని గ్రామాలను సైతం హుస్నాబాద్‌లో విలీనం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మండల ప్రజాప్రతినిధుల చేతగానీ తనానికి విలీనం అనేది నిదర్శనమన్నారు. సొంత భవనాలు నిర్మించాలని కొన్నిరోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. త్వరలో అమరణ నిరాహార దీక్ష కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు.

పోయొస్తాం.. పోచమ్మతల్లి

- ముగిసిన కొండపోచమ్మ ఉత్సవాలు
- చివరివారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- పోతరాజుల నృత్యాలు, శివసత్తులతో సందడిగా ఆలయ పరిసరాలు



నెత్తిన బోనంతో వస్తున్న మహిళ



ఆలయం ఎదుట భక్తుల సందడి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మూడునెలల కొండపోచమ్మ ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. సంక్రాంతి నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర ప్రతీ వారం సోమ, మంగళవారాల్లో కొనసాగింది. తొమ్మిది వారాల పాటు భక్తులు వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మవారికి ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు కొండపోచమ్మ చెంతకు చేరుకోవడం ఆనవాయితీ. ప్రతీ ఆదివారం మల్లన్న చెంతకు చేరుకున్న భక్తులు సోమ, మంగళవారాల్లో కొండపోచమ్మను దర్శించుకున్నారు. చివరివారం సోమవారం తెల్లవారుజామున మల్లన్న వద్ద అగ్నిగుండాలు చూసి భక్తులు సోమవారం సాయంత్రం, మంగళవారాల్లో కొండపోచమ్మకు చేరుకొని బోనాలు చేసి అమ్మవారికి నేవైద్యం సమర్పించారు. మంగళవారం చివరివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శివసత్తుల శిగాలతో, పోతరాజుల నృత్యాలతో ఆలయం మార్మోగింది. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవారిని దర్శించుకున్న భక్తులు సాయంత్రం తిరిగివెళ్లారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడునెలల అమ్మవారి ఉత్సవాలు మంగళవారంతో ముగిసినట్లు తెలిపారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'



మర్కూక్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మర్కూక్(గజ్వేల్): అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. మంగళవారం మర్కూక్‌లో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్, నాయకులు అజయ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహేశ్, సుధాకర్‌రెడ్డి, రాజు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే దిక్సూచిగా మారిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచాపూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యులు వెంకటేశం, అల్లీపూర్ సొసైటీ చైర్మన్ సదానందంగౌడ్, సర్పంచ్ గాజుల బాబు, ఎంపీటీసీ జమునఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని నాగారంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ లకావత్ మానస, జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): మండలంలోని కొక్కొండ గ్రామంలో సర్పంచ్ బంగ్ల గణేష్‌తో కలసి ములుగు ఎంపీపీ లావణ్య మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డుసభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): క్రీడల్లో గెలుపోటములు సహజమని రైతుబంధు మండల బాధ్యులు సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవక్కపల్లెలో జిల్లాస్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విజేతలైన బెజ్జంకి నవయువ యూత్, దేవక్కపల్లె క్రికెట్ జట్లకు నగదు పారితోషకంతో పాటు ట్రోఫీలను అందజేశారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

చిన్నకోడూరు మండల సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ సూచించారు. మంగళవారం చిన్నకోడూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మాణిక్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరి భాగస్వామ్యం కావాలన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకురావాలన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మెరుగైన పాలన అందించేందుకు ఎంతగానో కృషి చేస్తోందన్నారు. పల్లెల రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. పలు సమస్యలను సర్పంచ్‌లు సభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొండం వనిత, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, రైతుబంధు జిల్లా సభ్యులు వెంకటేశం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మల్లేశం, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సిద్దిపేటలో ప్రజల భాగస్వామ్యం అవసరం



34వ వార్డులో నాలాను పరిశీలిస్తున్న రాజనర్సు

సిద్దిపేటకమాన్: స్వచ్ఛ సిద్దిపేటలో ప్రజల భాగస్వామ్యం మరింత అవసరమని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, డాక్టర్ శాంతితో కలిసి పట్టణంలోని 34, 35వ వార్డుల్లో పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు సహకారంతో స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుకున్నామన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లోని ప్రజలు కచ్చితంగా చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసి చెత్త బండికి మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరుబయట చెత్తవేసే వారికి జరిమానాలు విధిస్తామన్నారు. వార్డుల్లో చెత్త బండి ఉదయాన్నే వస్తుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో మురుగు ప్రవహించే నాలాలను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుడాల సంధ్యశ్రీకాంత్, భూంపల్లి శ్రీలతశ్రీహరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

దుబ్బాక: పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని సర్పంచ్‌లు కేత కనకరాజు, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు, లింగారాజు పల్లి, కోనాయి పల్లి, గాజులపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చిరుధాన్యాల వంటకాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, యశోద, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

సిద్దిపేటరూరల్: మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ కానుకగా వడ్డీలేని రుణం డబ్బులను మహిళా సంఘాల ఖాతాల్లో జమచేసినందుకుగాను మంగళవారం మండల ఐకేపీ కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీదేవి చందర్‌రావు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, డీఆర్డీఓ గోపాల్‌రావు, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం రుతుప్రేమపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ యాదయ్య, ఏపీఎం విజయనిర్మల, సీబీఏ ఆడిటర్ వేణు, సీసీలు, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నష్ట పరిహారం అందించాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని టీపీసీసీ డెలికేట్ సభ్యుడు జశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ తొలి విజయం మహాడ్ చెరువు ఉదంతం

హుస్నాబాద్: అంబేడ్కర్ హక్కుల పోరాటం తొలి విజయం మహాడ్ చెరువు ఉదంతమని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ కేడం లింగమూర్తి అన్నారు. హక్కుల పోరాటానికి విజయం సాధించి నేటికీ 96 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కో–కన్వీనర్ వెన్న రాజు, నాయకులు కిష్టస్వామి, బిఖ్యా నాయక్, హరిబాబు, సంపత్, శంకర్ పాల్గొన్నారు.

◆ రేపు దుకాణాలకు వేలం పాట

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసే విక్రయ దుకాణాలకు గురువారం బెజ్జంకి గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాటను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు సకాలంలో హాజరై దరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

◆ 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిద్దిపేటఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

◆ 23న గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానం

దుబ్బాకరూరల్: జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన గ్రామ పంచాయతీలకు ఈ నెల 23న అవార్డులను అందజేస్తామని ఎంపీడీఓ భాస్కరశర్మ మంగళవారం తెలిపారు. దుబ్బాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

◆ న్యాయవాదుల దీక్షకు సంఘీభావం

గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుకు న్యాయవాదులు చేస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలోని కోర్టు ప్రాంగణం సమీపంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా వారికి కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు గజ్వేల్ బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

◆ నియామకం

సిద్దిపేటజోన్: అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడిగా పయ్యావుల ఎల్లం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఐలయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అయిలయ్య, మధు, ప్రచార కార్యదర్శిగా దుబ్బరాజం, ప్రధాన కార్యదర్శిగా ఉమేశ్, సహాయ కార్యదర్శులుగా యాదయ్య, కృష్ణ, కోశాధికారిగా ఎల్లంతో పాటు కార్యవర్గ సభ్యులుగా మధుపతి, రామచంద్రం, హరికృష్ణ, తిరుపతి, రామచంద్రం ఎన్నికయ్యారు.

◆ రైతుబీమా చెక్కు అందజేత

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో ఇటీవల మృతి చెందిన రైతు కాపరబోయిన రాజేశం కుటుంబానికి మంజూరైన రైతుబీమా రూ.5లక్షల మంజూరు పత్రాన్ని మంగళవారం కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

◆ మనోచేతనలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని మనోచేతన స్వచ్ఛంద సంస్థ ఆవరణలో మంగళవారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎక్సైజ్ ఎస్ఐలు పరకాల సురేశ్, తామిశెట్టి వినోద్‌కుమార్‌లు దివ్యాంగులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు కాశెట్టి రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ 'రుతుప్రేమ'పై అవగాహన కల్పించాలి

నంగునూరు(సిద్దిపేట): రుతుప్రేమపై మహిళలు, బాలికలకు అవగాహన కల్పించాలని డాక్టర్ శాంతి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. గట్లమల్యాలలో మంగళవారం రుతుప్రేమపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ.. రుతుప్రేమపై అనుమానాలు, అపోహలను తొలగిపోయేలా చూడాల్సిన బాధ్యత డ్వాక్రా గ్రూపు మహిళలపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ ఏపీఎం ఆంజనేయులు, సీసీలు, గ్రామైఖ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



అక్కన్నపేటలో కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి



అల్లీపూర్‌లో కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లీపూర్ కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు న్యూట్రీషన్ కిట్, రాగి లడ్డూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దీంతో విద్యార్థులకు మేధాశక్తి, ఆలోచన శక్తి, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందన్నారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమన్ని ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులు ప్రతి రోజు వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు సుజాత, ఫార్మాసిస్టు రాజమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రతి విద్యార్థి విద్యతో పాటు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. మిరుదొడ్డి కేజీబీవీలో ఆయుష్ ఆధ్వర్యంలో సాంప్రదాయ వైద్య విధానాలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి చదువుదున్న విద్యార్థులకు న్యూట్రిషన్ హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ జోగు ప్రభుదాస్, ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎస్.ఉమాదేవి, విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత, ఆయుర్వేదిక్ ఫార్మాసిస్టు రమేశ్, నరేశ్, కుమార్, రంజిత్, స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినిలు చేసిన యోగా, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కేజీబీవీలో మంగళవారం వైద్యాధికారి సుజాత పదో తరగతి విద్యార్థులకు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 34మంది బాలికలకు ఆయూష్ కిట్స్ అందజేశామని, దీంతో విద్యార్థులకు ఆలోచన శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా రాగి లడ్డు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌హెచ్ఓ సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'జనచైతన్య యాత్ర' విజయవంతం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సిద్దిపేటఅర్బన్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాత్రలో ప్రజాస్వామ్య వాదులు, లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మతోన్మాదం, కార్పొరేట్ విధానానికి వ్యతిరేకంగా ఐక్యంగా నినాదించాలన్నారు. ఈ నెల 26న జనచైతన్య యాత్ర సిద్దిపేటకు చేరుకుటుందని, 27న బహిరంగ సభ ఉంటుందని, ఆ రోజు బైక్ ర్యాలీతో సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, ఆర్ఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మన్నె కుమార్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరశురాం, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సత్తిరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నవీన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భాస్కర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది సంబురాలు



హుస్నాబాద్: వేడుకల్లో విద్యార్థులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాల ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది సంబురాలు మంగళవారం నిర్వహించారు. తెలుగు సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే పండగ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని సర్ సీవీరామన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు షడ్రుచుల ఉగాది పచ్చడి, భక్షాలు తయారు చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులే పంచాంగం చదివి వినిపించారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని చందాపూర్ పాఠశాలలో ఉగాది పండగ విశిష్టత, పచ్చడి చేసే విధానంపై విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సిద్దేశ్వర్ వివరించారు. అలాగే బాల కవుల సమ్మేళనంతో పాటు కథలు, కవితా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సుగుణ సాహితీ సంస్థ వారు విద్యార్థులను సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాంపురం ప్రాథమిక పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ భిక్షపతి ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు నిర్వహించారు.

కష్టం తీరింది.. కల నెరవేరింది



గౌరవెల్లి గ్రామ వ్యూ

- హుస్నాబాద్‌లో నాలుగు రెవెన్యూ గ్రామాల విలీనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అక్కన్నపేట(హుస్నాబాద్): దశాబ్దాల పోరాటానికి తెరపడింది. అక్కన్నపేట మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలు గౌరవెల్లి, రేగొండ, జనగామ, కేశవాపూర్‌లను హుస్నాబాద్‌లో విలీనం చేస్తూ ప్రభుత్వం సోమవారం ప్రాథమిక గెజిట్‌ను విడుదల చేసింది. అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో చెప్పాలంటూ పేర్కొంది. ఆ గ్రామాలు హుస్నాబాద్‌లో విలీనం కానున్న నేపథ్యంలో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రేగొండ, గోవర్ధనగిరి, మల్‌చెర్వుతండా, బొడిగెపల్లి, గౌరవెల్లి, గుడాటిపల్లి, జనగామ, గుబ్బడి, కేశవాపూర్, మంచినీళ్లబండ గ్రామాలు హుస్నాబాద్‌లో విలీనం కానున్నాయి. అక్కన్నపేట మండలం ఏర్పాటు నుంచి ఈ రెవెన్యూ గ్రామాలను హుస్నాబాద్‌లో కలపాలని ప్రతిపాదన ఉంది. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, 10గ్రామాల విలీనానికి కృషి చేశారు. దీంతో గోవర్ధనగిరి, రేగొండ, మల్‌చెర్వుతండా, కేశవాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రంగా ప్రకటించాలి



గౌరవెల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి. మండల ఏర్పాటుకు కావాల్సిన అర్హతలు, జనాభా, సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

– గొల్లపెల్లి వీరాచారి, బీజేపీ మండల అధ్యక్షుడు

సంతోషంగా ఉంది



చాలా రోజులుగా మా గ్రామాన్ని హుస్నాబాద్‌లో కలపాలని కోరుతున్నాం. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. విలీనం చేయడంపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– పీచర సునీత, సర్పంచ్, గోవర్ధనగిరి